నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12




## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం

చేతగాని మాటలు చెబుతున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం. దళితబంధు, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, ధరణి వంటి పథకాలతో సంతోషంగా బతుకుతున్న మమ్మల్ని ఆగమాగం చేయడానికి కాంగ్రెస్ వస్తున్నది. ఆ పార్టీని మేం రానివ్వం. రైతులను రాజులా చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వమే మళ్లీ వస్తుంది. మా ఎస్సీ కాలనీ వాళ్లమంతా కారు గుర్తుకే ఓట్లేస్తాం. మొన్న బూర్గంపాడు వద్ద జరిగిన సభలో.. దళితబంధును పైలెట్ ప్రాజెక్టుగా మాకందరికి ఒక్కసారే ఇస్తామని సీఎం కేసీఆర్ సార్ అన్నారు. దళితబంధు వస్తే మా కుటుంబాలన్నీ బాగుపడుతాయి. కారు గుర్తుకే నా ఓటు వేస్తా.

*– గాందెర్ల కిరణ్, తూరుబాక, ఎస్సీ కాలనీ, గుండాల మండలం*




## ప్రజల మధ్యే ఉంటా.. సేవకుడినై పనిచేస్తా

- కాగితాలకే పరిమితమయ్యే వాగ్దానాలు నేను చేయను
- ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని చేసి చూపించా..
- రహదారులు నిర్మించా.. సర్కార్ దవాఖానలను బలోపేతం చేశా
- సత్తుపల్లికి నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు తీసుకొచ్చా..
- ప్రజలే నన్ను గెలిపించుకుంటారు: ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

వివరాలు 2లో..

### దశాబ్దాల కాంగ్రెసోళ్ల పాలనలో కడగండ్లే

- నాడు పంటకు నీరు పెట్టేందుకు నిత్యం పడిగాపులే
- ఎక్కడ చూసినా కాలిపోయిన మోటర్లు.. పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లే..
- కంటి నిండా కునుకుండదు.. కరెంటోళ్ల జాడుండదు..
- 'భూమాత'తో భూయాజమాన్యం 'హస్త'గత సమాప్తం
- కాంగ్రెస్ నేతల హామీలపై కన్నెర్ర చేస్తున్న రైతాంగం



# చెయ్యికి పెత్తనమిస్తే చేటు

## కరెంటు ఖతమైతది.. 'ధరణి' మట్టిల కలుస్తది

మధ్య పేజీలో..

దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో రైతులు నరకయాతనపడ్డారు. పంటలు సాగు చేసుకోవాలంటే నీళ్లు, విద్యుత్, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పనిముట్లు ఇచ్చిన పాపాన పోలేదు. అరకొరగా పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు. అప్పులపాలైనా పట్టించుకోలేదు. ఆత్మహత్యలు చేసుకున్నా కన్నెత్తి చూడలేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం పంటలకు పుష్కలంగా సాగునీరు ఇస్తున్నది. 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నది. సీజన్‌కు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నది. సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నది. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. రైతుబంధు ద్వారా సీజన్‌కు ముందే పంట పెట్టుబడికి సాయం అందిస్తున్నది. రైతుబీమాతో రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నది. ధరణి పోర్టల్‌తో భూములకు భద్రత కల్పిస్తూ.. దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్లు చేయిస్తూ.. పైసా ఖర్చు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నది. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నేతలు పూటకో చోట, నోటికొచ్చిన వాగ్దానాలు చేస్తున్నారు. మూడు గంటల కరెంటుతోనే పంట పండించుకోవచ్చని.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని.. 24 గంటల కరెంటు దండగని ఉచిత సలహాలు ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు గంటల విద్యుత్ మూలకు సరిపోదని, భూమాత పోర్టల్‌తో దళారీ వ్యవస్థను తేవాలని చూస్తున్నదని మండిపడ్డారు.. మునుపటి రోజులు మళ్లీ వద్దని, నిత్యం మా మేలుకోరే కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, బీఆర్‌ఎస్‌కే మా మద్దతు ఉంటుందని చెబుతున్నారు. *- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ)*

## ఖమ్మాన్ని అగ్రభాగాన నిలబెడతా..

- మరో అవకాశమిస్తే పెద్ద నగరాల మాదిరి తీర్చిదిద్దుతా..
- ఇప్పటికే సాంకేతికతను జోడించి చెత్త సేకరణ చేస్తున్నాం..
- ఖమ్మం డివిజన్ల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి అజయ్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

వివరాలు 12లో..

12



ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

## జీవో 76తో పేదలకు ఇళ్లస్థలాలిచ్చాం

ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరించి గూడు కల్పించాం

పట్టణంలోని ప్రతి వీధిలోనూ సీసీ రోడ్లు నిర్మించాం

కొత్తగూడెం ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

- బూర్గంపహాడ్ ప్రచారంలో ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా

12



బూర్గంపహాడ్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు